**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.09.01.2019.**

# ఇంటిలో దొంగతనం చేసిన కేసులో నిందితునకు జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్‌లో**నమోదైన క్రైం.నెం.92/2017 సెక్షన్ 457, 380 ఐ.పి.సి.** కేసులో నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, భూపాలపల్లి జిల్లాకు చెందిన శ్యామల కృష్ణా రావు అలియాస్ రమేష్(38)పై ది.09.01.2019న 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు 3 నెలలు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఇబ్రహీంపట్నంకు చెందిన ఒరుసు శ్రీదేవి అను ఆమె ది.05.2.2017న సాయంత్రం ఇంటిలోని బీరువాలో కొంత నగదును పెట్టి ఇంటికి తాళంవేసి మధిర తన అమ్మ గారి ఇంటికి వెళ్ళి తిరిగి ది.12.02.2017న రాత్రి 7.30 గంటలకు వచ్చిచూడగా ఇంటికి వేసిన తాళాంను పై నిందితుడు విరగకొట్టి ఇంటిలో బీరువాలో ఉన్న నగదును మరియు బంగారంను పై నిందితుడు దొంగిలించడం జరిగింది.

ఈ నేపథ్యంలో భాదితురాలు శ్రీదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ ఎస్.ఐ శ్రీ పి.శ్రీనివాస్ గారు కేసు నమోదు చేసి, దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసువారికి పంపగా, దర్యాప్తులో భాగంగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ బాలమురళీ కృష్ణ గారు నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, భూపాలపల్లి జిల్లాకు చెందిన శ్యామల కృష్ణా రావు అలియాస్ రమేష్(38)ను ది.08.11.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసులకు సంబంధించి నిందితుడైన తెలంగాణా రాష్ట్రం, భూపాలపల్లి జిల్లాకు చెందిన శ్యామల కృష్ణా రావు అలియాస్ రమేష్(38), న్యాయ స్థానంలో నేరం ఒప్పుకున్నందున 4వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.09.01.19న నిందితునకు 3 నెలలు పాటు జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---